




https://epaper.tharangalu.in

RNI. TELTEL / 2022 / 83463

జాతీయ దిన ప్రతిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
శుక్రవారం
27 మార్చి 2026
సంపుటి 03
సంచిక 168
పేజీలు 8
వెల రూ. 5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh   Epaper: www.tharangalu.in.com




## మార్కాపురంలో ఘోర రోడ్డు ప్రమాదం

- 13 మంది సజీవ దహనం
- రాష్ట్రాన్ని కలచివేసిన ఘటన
- బస్సు-టిప్పర్ ఢీకొనడంతో ఒక్కసారిగా మంటలు
- గాయపడిన వారి పరిస్థితి విషమం

**మార్కాపురం, మార్చి 26,తరంగాలు :** ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురం జిల్లాలో ఈరోజు తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని రాష్ట్రవ్యాప్తంగా విషాదాన్ని మిగిల్చింది. ప్రైవేట్ బస్సు, టిప్పర్ లారీ ఢీకొన్న ఈ ఘటనలో 10 మంది ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. పలువురు తీవ్రంగా గాయపడటంతో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. హైదరాబాద్ నుంచి పామూరుకు సుమారు 40 మంది ప్రయాణికులతో బయలుదేరిన ప్రైవేట్ బస్సు మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలోని క్వారీల వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న టిప్పర్ లారీని బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న ప్రభావం తీవ్రంగా ఉండటంతో బస్సు పూర్తిగా దెబ్బతింది.

ప్రమాదం తర్వాత బస్సు డీజిల్ ట్యాంక్ పగిలిపోవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వేగంగా వ్యాపించిన మంటలు క్షణాల్లోనే బస్సు, టిప్పర్‌ను చుట్టుముట్టాయి. మంటల

➤ మిగతా 2వ పేజిలో..




## భూపరిపాలనలో కొత్త దశ: భూభారతి పోర్టల్ ప్రారంభం

- ఏప్రిల్ 2 నుంచి ఐదు మండలాల్లో పైలట్ అమలు
- సర్వే నుంచి రిజిస్ట్రేషన్ వరకు ఒకే వేదిక
- ప్రతి సర్వే నంబర్‌కు భూధార్ నంబర్

➤ 2వ పేజిలో..

### అక్రమ సంపాదనే లక్ష్యంగా

# అడ్డదారులు

- రాయపర్తిలో లిక్కర్ సిండికేట్ దందా
- సిండికేట్ దందాకు ఎక్సైజ్ అధికారుల పచ్చ జెండా
- ధనార్జనే ధేయంగా గ్రామాల్లో బెల్ట్ షాపులకు ప్రోత్సాహం
- నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ శాపులకు మద్యం అమ్మకాలు
- ఎమ్మార్పీ కంటే క్వార్టర్కు 20, ఆఫ్ కు 40,ఫుల్ కు 80,బీరు కు 20 రూపాయలు అదనంగా వసూలు
- మద్యం వ్యాపారుల అడుగులకు మడుగులొత్తుతున్న ఎక్సైజ్ అధికారులు
- ఉన్నతాధికారులైన స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికుల వేడుకోలు




**రాయపర్తి, మార్చి 26,తరంగాలు :** అడ్డగోలు సంపాదనే లక్ష్యంగా మద్యం వ్యాపారులు ఏకమై అడ్డదారులు తొక్కుతున్నారు.

వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో మద్యం విక్రయాల్లో సిండికేట్ దందా యథేచ్ఛగా కొనసాగుతోంది.

మద్యం వ్యాపారంలో ఆరి తేరిన కొందరు వ్యాపారులు ఎక్కువ లాభాలను అర్జించేందుకు సిండికెటుగా మారి చక్రం తిప్పుతున్నారు.రాయపర్తి మండల కేంద్రంలో మూడు మద్యం షాపులు ఉండగా అందులో ఒక షాపు నుండి సంబంధిత అధికారుల సూచనల మేరకే మండలంలోని వివిధ గ్రామాల బెల్ట్ షాపు యజమానులకు నిత్యం మద్యం సరఫరా చేస్తున్నట్లు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.మద్యం షాపులు దక్కించుకున్న వారు సిండికేట్ గా ఏర్పడి గ్రామాలలో గల్లి గల్లి కో బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారు. బెల్ట్ షాప్ నిర్వాహకుల నుండి క్వార్టర్ కు 20, ఆఫ్ కు 40,ఫుల్ బాటిల్ కు 80,బీరు కు 20 రూపాయల చొప్పున ఎమ్మార్పీ కంటే అదనంగా పైసలు వసూలు చేస్తూ వైన్స్ యాజమానులు సొమ్ము చేసుకుంటున్నారు . మీరు గ్రామాల్లో యదేచ్ఛగా మద్యం అమ్మకాలు జరపండి. మీ వద్దకు ఏ అధికారి రాడు. రాకుండా చూసుకునే బాధ్యత మాది.అంటూ బెల్ద్ షాపు నిర్వాహకులకు భరోసా కల్పిస్తున్నారు అనే సమాచారం. అయితే నెల నెల ఎక్సైజ్,పోలీస్ అధికారులకు మామూళ్లు ముట్టడంతో బెల్ట్ షాపుల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో 24 గంటలు మద్యం అందుబాటులో ఉండడంతో యువత పెడుదారిన పడుతున్నారని,

➤ మిగతా 2వ పేజిలో..

## యుద్ధం ముగింపు దిశగా చర్చలు

- పశ్చిమాసియాలో శాంతి దిశగా అడుగులు
- 15 సూత్రాల కాల్పుల విరమణ ప్రతిపాదనను సిద్ధం చేసిన ట్రంప్ ప్రభుత్వం
- అంతర్జాతీయ మార్కెట్‌లో ఒడిదుడుకులు
- ముడి చమురు ధరల తగ్గుదల ఉన్నప్పటికీ దేశీయంగా పెరిగిన బంగారం

**డెస్క్, మార్చి 26 (తరంగాలు ప్రతినిధి):** పశ్చిమాసియాలో గత కొన్ని వారాలుగా కొనసాగుతున్న యుద్ధ మేఘాలు క్రమంగా తొలగిపోయే సూచనలు కనిపిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ యుద్ధాన్ని ముగించేందుకు తీవ్రస్థాయిలో దౌత్య ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఇందులో భాగంగా ఇరాన్‌కు 15 సూత్రాలతో కూడిన కాల్పుల విరమణ ఒప్పంద ప్రతిపాదనను పంపినట్లు

➤ మిగతా 2వ పేజిలో..

## నేడు సీఎంలతో ప్రధాని సమావేశం

- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దేశవ్యాప్త సమన్వయం
- చమురు భద్రత, సరఫరా మార్గాలపై చర్చ
- విదేశాల్లో భారతీయుల రక్షణపై దృష్టి



**న్యూఢిల్లీ, మార్చి 26 (తరంగాలు ప్రతినిధి):** పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ పరిస్థితులు, అంతర్జాతీయ సంక్షోభం నేపథ్యంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ కీలక నిర్ణయాలకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించనున్నారు. సాయంత్రం 6:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశంలో ప్రస్తుత పరిస్థితులపై సమగ్ర చర్చ జరగనుంది. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం ప్రపంచ దేశాలపై పడుతున్న నేపథ్యంలో భారత్‌పై కూడా దాని ప్రభావం కనిపిస్తున్నది. ముఖ్యంగా చమురు సరఫరా, ధరల స్థిరత్వం, వాణిజ్య మార్గాలపై ప్రభావం పడే అవకాశం ఉండటంతో కేంద్రం అప్రమత్తంగా ఉంది. ఈ నేపథ్యంలో దేశంలో ఏర్పడే సమస్యలను ముందుగానే అంచనా వేసి తగిన చర్యలు తీసుకోవడంపై ప్రధానంగా చర్చ జరగనుంది సమావేశంలో చమురు భద్రత, సరఫరా మార్గాల నిర్వహణ, అత్యవసర పరిస్థితులకు సిద్ధంగా ఉండే ప్రణాళికలు, విదేశాల్లో ఉన్న భారతీయుల రక్షణ వంటి అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నాయి. రాష్ట్రాలు, కేంద్రం కలిసి సమన్వయంతో పనిచేసి "టీమ్ ఇండియా"గా వ్యవహరించాల్సిన అవసరాన్ని ప్రధాని మోదీ మరోసారి గుర్తు చేయనున్నారు.

అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో దేశీయ స్థిరత్వం ఎలా కాపాడుకోవాలన్న దానిపై కూడా చర్చ జరగనుంది. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు రాష్ట్రాలు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచనలు ఇవ్వనున్నట్లు సమాచారం. ప్రజలకు అవసరమైన వస్తువుల సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని కూడా చర్చలో ప్రాధాన్యం ఉండనుంది.




జాతీయ దిన పత్రిక
తరంగాలు

## గానుగ నూనెనే వాడండి

- ఐసిడిఎస్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి



**వరంగల్ ప్రతినిధి, మార్చి 26,తరంగాలు:** ప్రతి ఒక్కరూ గానుగ నూనె వాడాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 32వ డివిజన్ విమ్స్ కాలేజీ అంగన్వాడీ కేంద్రం నందు ఏర్పాటుచేసిన తల్లుల సమావేశానికి ఐసిడిస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చక్కెర అసలు వాడకూడదని, చాక్లెట్లు, బిస్కెట్లకు బదులుగా మనకు స్థానికంగా లభించే చిరుధాన్యాలైన బొబ్బర్లు, పెసర్లు, పల్లీలు, శనగలు, సజ్జలు,ఉలువలు మొదలగునవి పొట్టు ధాన్యాలు పిల్లలు, పెద్దలు (గుగ్గిళ్ళు )ఉడకబెట్టి తీసుకోవడంతో పాటు ప్రతిరోజు అందరూ ఆహారంలోకి నెయ్యి వాడాలని తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్లు శ్రీలత, సునీత, జ్యోతి, ఆయా స్వప్న, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలందరికీ శ్రీ రామా నవమి శుభాకాంక్షలు...

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ జిల్లా ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గురువారం ప్రకటన విడుదల చేశారు. శ్రీసీతారాముల దీవెనలతో రాష్ట్ర ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని అభిలషించారు.రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇంటింటా శ్రీరామనవమి పర్వదినాన్ని, రాములవారి కల్యాణాన్ని వేడుకగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. సకల గుణ సంపన్నుడు శ్రీరాముడు; ఎన్ని కష్టాలు ఎదురైనా ధర్మం వీడలేదు, అబద్ధం ఆడలేదు; ప్రజారంజక పాలకుడు శ్రీరాముని జీవితం తరతరాలకు ఆదర్శనీయం అని తెలిపారు. ఆ జానకీవల్లభుడి ఆశీస్సులు తెలుగు ప్రజలందరిపై సదా ఉండాలని కోరుకుంటూ అందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్తగా భద్రాచల శ్రీ సీతారామ స్వామి దేవస్థాన ఉత్సవ కమిటీలో భాగస్వామ్యులైన సభ్యులు ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. అదేవిదంగా గత ప్రభుత్వానికి భిన్నంగా భద్రాచలం శ్రీ సీతారామ దేవస్థానం పట్టణ అభివృద్ధికి 586 కోట్లు అంచనా వేసి మొదటి దశలో 351 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందని, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ చేసిన దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అందుకు సహకరించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లకు సహచర మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- సర్పంచ్ దాసరి రమేష్
- శంకర కంటి ఆసుపత్రి వైద్య శిబిరం ఏర్పాటు




**తరంగాలు, మార్చి:26, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి :** ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ దాసరి రమేష్ అన్నారు.ఖానాపురం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శంకర కంటి ఆసుపత్రి వారు నిర్వహించగా సర్పంచ్ దాసరి రమేష్, ఉప సర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని "ప్రగతి స్వచ్ఛంద సేవ సంస్థ" సహకారంతో శంకర కంటి ఆసుపత్రి వారు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఖానాపురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ద్వారా 66 మందికి కంటి వైద్య పరీక్షలు చేయగా 27 మందికి ఆపరేషన్ చేయాలని ఎంపిక చేయడం జరిగిందన్నారు. మరియు మధ్యతరగతి, ఆర్థిక స్తోమత లేని వారికి నాణ్యమైన అన్ని రకాల కంటి చికిత్సలను డాక్టర్లు పరిశీలించి కంటి చూపుతో బాధపడుతున్న వారికి సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. ఖానాపురం గ్రామంతో పాటుగా చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు కంటిచూపుతో బాధపడుతున్న వారికి ఉచితంగా పరీక్షలు చేసి శంకర కంటి ఆసుపత్రి వారే స్వయంగా ప్రయాణ చార్జీలు, భోజన సౌకర్యం కల్పించి ఆపరేషన్లు చేయడం పేద ప్రజలకు ఎంతో లాభదాయకమని అన్నారు. ఇప్పటినుండి ప్రతి నెలలో ఒకసారి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని దీనిని గ్రామస్తులు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సట్ల సుప్రజ, శంకర కంటి ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది, ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు, వార్డు సభ్యులు వేములపల్లి వెంకట ప్రసాదరావు, గుండ్లపల్లి విజయ్, మహమ్మద్ అజహార్, మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ సర్పంచ్ పరుచూరి సుబ్బారావు, మచ్చిక అశోక్, మర్రి రామస్వామి, గంగాపురం రమేష్, భూక్య నవీన్, జటంగి మహేష్, బిక్షం, పోషాలు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు కీలకం





- వైరా ఏసీపీ సారంగపాణి

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు చాలా కీలకమైనదని, కంటి చూపు బాగుంటేనే వాహనాన్ని సమర్ధవంతంగా నడపగలుగుతారని వైరా ఏసీపీ సారంగపాణి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కొనసాగుతున్న అరైవ్ అలైవ్ మూడోవ విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా.. వైరా ఏసీపీ పర్యవేక్షణలో తల్లాడ హైవే లో వెళ్తున్న భారీ వాహనాల డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు ఎల్ వి ప్రసాద్ ఐ హాస్పిటల్ సహకారంతో తల్లాడ పోలీస్ స్టేషన్లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో, లారీ, ట్రాక్టర్, కారు డ్రైవర్లకు రోడ్డు భద్రతలో పాటించాల్సిన నియమాలపై సమగ్రంగా వివరించారు. ఈ శిబిరం ద్వారా 110 మందికి పైగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు ఇచ్చారు. వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, క్రమం తప్పకుండా కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకుని తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని తెలిపారు. చాలా మంది డ్రైవర్లు కంటి చూపును అశ్రద్ధ చేస్తున్నారనే ఉద్దేశంతో కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైరా ఇన్స్పెక్టర్ వెంకటప్రసాద్, ఎస్సై వెంకటకృష్ణ లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

- ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలి
- అధికారులు నిర్మాణాల పురోగతిని నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అందిస్తున్న ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఇస్లావత్ తండా గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. లబ్ధిదారులతో నిర్మాణంలో ఉన్న ఇండ్ల ప్రస్తుత పరిస్థితుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో తిరుగుతూ నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల దశలను ప్రత్యక్షంగా పరిశీలించి, లబ్ధిదారులకు ఇళ్లు త్వరితగతిన పూర్తయ్యేలా పనులను వేగవంతం చేసేలా అధికారులు సహకారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండలంలో మొత్తం 802 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా, 736 ఇండ్ల నిర్మాణాలు వివిధ దశలలో, కొన్ని గృహ ప్రవేశాలకు సిద్దంగా, రూఫ్ స్థాయి, లేంటల్ స్థాయి, బేస్మెంట్ స్థాయిలలో ఉన్నాయని తెలిపారు. పునాది పూర్తయిన తర్వాత, గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత, స్లాబ్ దశలో, నిర్మాణం పూర్తిగా పూర్తయిన తర్వాత మొత్తంగా ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వ అర్థిక సాయం లబ్ధిదారుల ఖాతాలో జమచేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. అర్హులై పునాది స్థాయి వరకు కట్టుకోలేని వారికి మహిళా సంఘాల ద్వారా రుణం ఇప్పించుటకు చర్యలు తీసుకున్నామని కలెక్టర్ అన్నారు. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు కొనసాగించేందుకు సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పనులు ఆలస్యం కాకుండా నిర్దేశిత గడువులో పూర్తి చేసి లబ్ధిదారులకు గృహాలను ప్రారంభోత్సవం కు సిద్ధం చేయాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించడమే లక్ష్యమని, ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనులు నిర్వహించుకోవాలని, దశలకు అనుగుణంగా బిల్లు వస్తున్నాయి కాబట్టి నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా వేగవంతంగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తే ప్రభుత్వ నిధులు కూడా త్వరగా విడుదల అవుతాయని, అందువల్ల లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా పనులను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అధికారులు కూడా పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సహకారం అందించాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రతి లబ్ధిదారు సొంత ఇంటి కలను నెరవేర్చుకోవాలని తెలిపారు.

అధికారులు ఇండ్ల పురోగతిని నిరంతర పర్యవేక్షణ చేయాలని, లబ్ధిదారులకు ప్రతి దశలో ప్రభుత్వం నుండి సహకారం అందించాలని, తక్కువ ధరలో నాణ్యమైన నిర్మాణం చేపట్టేలా సలహాలు, సహకారం అందించాలని అన్నారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమమని, అధికారులు వ్యక్తిగత శ్రద్ధతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, హౌజింగ్ డిఇ జగ్రాం, ఏఇ నవ్య, పంచాయతీ కార్యదర్శి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాపై బిఎల్ఓలకు ప్రత్యేక శిక్షణా తరగతులు ప్రారంభించిన తహసీల్దార్ - నంగునూరి రమేష్




**తరంగాలు, మార్చి:26, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి**

ఖానాపురం మండల కేంద్రంలో తహసీల్దార్ నంగునూరి రమేష్ అధ్యక్షతన హై స్కూల్ లో ఏర్పాటుచేసిన ( స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ ) హౌస్ టు హౌస్ సర్వే విధి విధానాల గురించి బి ఎల్ ఓ లు అందరికీ ఎలక్షన్ ట్రైనింగ్ అధికారులు శిక్షణా తరగతులు నిర్వహించారు. దీనిలో భాగంగా అధికారులు బి ఎల్ ఓ లకు తెలియజేస్తూ ఓటర్ జాబితాను తప్పులు లేకుండా సక్రమంగా ఉండేందుకు హౌస్ టు హౌస్ సర్వే నిర్వహించాలని, మరణించిన వారిని గుర్తించి వారి కుటుంబ సభ్యుల నుండి ఎల్ ఓ సి తీసుకొని వారి పేర్లు ఫోటో జాబితా నుండి తొలగించాలని, ఒకే ఓటర్ కు డబుల్ ఓటర్లుగా నమోదైన వారిని గుర్తించి ఒక ఓటు మాత్రమే ఉండేలాగా చూడాలని, పెళ్లి అయి వేరే గ్రామంలో ఉంటున్న ఆడపడుచుల ఓటర్లను గుర్తించాలని, అనేక సంవత్సరాలుగా ఓటరుగా కొనసాగుతూ స్థానికంగా ఎలాంటి సంబంధం లేకుండా ఉన్న వారిని గుర్తించాలని, 18 సంవత్సరాల పైబడి ఉన్న యువతీ, యువకులను గుర్తించి వారిని తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేయాలని ఉపోద్ఘాతం చేశారు.

ఈ కార్యక్రమంలో అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనింగ్ అధికారులు సతీష్ కుమార్, సుధాకర్ రావు, సూపర్వైజర్స్, ఎం పి ఎస్ ఓ సుగుణ, ఏ ఆర్ ఐ చెన్నమల్ల స్వామి, జూనియర్ అసిస్టెంట్లు శివకోటి, రమేష్, జి పి ఓ లు రమేష్, మహేందర్, వెంకన్న, నాగరాజు, స్వప్న, అనిల్, స్వరూప, కుమారస్వామి, బి ఎల్ ఓ లు రాణి, దేవేంద్ర, ఇందిర, సునీత, నిర్మల, కుమారస్వామి, జ్యోతి, యాకన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సుదిమళ్ళలో ఆగని అక్రమ నిర్మాణాలు

- అక్రమ కట్టడాల వెనక ప్రజాప్రతినిధులు
- చోద్యం చూస్తున్న అధికారులు





**ఇల్లందు ప్రతినిధి మార్చి26,( తరంగాలు):** ఇల్లందు మండలం సుదిమళ్ళ పంచాయితీ అక్రమ నిర్మాణాలకు అడ్డగా మారిందని. ఆదివాసి హక్కులను రక్షించాల్సిన పంచాయతీ, రెవిన్యూ అధికారులు ఆ హక్కులను కాలరాస్తున్నారని ఆదివాసీ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టాలకు విరుద్ధంగా గిరిజనేతరులు భూములు కొనడం, లేదా నిర్మాణాలు చేపట్టడంపై కఠినమైన నిషేధాలు ఉన్నాయి, కానీ కొందరు అధికార పార్టీ అండదండలతో, ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని బినామీ పేర్లతో కొనుగోలు చేసి బినామీ పేర్లతో భూములను ఆక్రమించి కోట్లాది రూపాయల విలువైన వాణిజ్య సముదాయాలను, భవనాలను నిర్మిస్తున్నారు అని అన్నారు. క్షేత్రస్థాయిలో నిర్మాణాలు జరుగుతున్న పంచాయితీ, రెవిన్యూ అధికారులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారని ఆగ్రహించారు. అక్రమ కట్టడాలకు నోటీసులు ఇవ్వాల్సింది పోయి వాటికి మౌలిక వసతులు కల్పించడంలో చూపిస్తున్న ఉత్సాహం వెనక అంతర్యం ఏమిటి అంటూ ఆదివాసి సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ఈ అక్రమ నిర్మాణల పై మౌనం వహించడం వారి ద్వంద వైఖరికి నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు.ఈ అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేస్తూ నోటీసులు ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో ఏజెన్సీలో నిర్మిస్తున్న నిర్మాణాలపై జిల్లా కలెక్టర్,పి.ఓ కి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
శుక్రవారం, 27 మార్చి, 2026


## ఇల్లందు బార్ అసోసియేషన్ నామినేషన్ల ప్రక్రియ సక్రమమే:

- ఎన్నికల సహాయ అధికారి దంతాల ఆనంద్



**ఇల్లందు ప్రతినిధి మార్చి 26, ( తరంగాలు ):**
స్థానిక ఇల్లందు కోర్టు ఆవరణంలో ఈనెల 26వ తారీఖున జరగబోయే బార్ అసోసియేషన్ ఎన్నికల కోలాహలం మొదలైంది. నిన్న నామినేషన్ ప్రక్రియ ముగియగా, నేడు నామినేషన్లు వేసిన అభ్యర్థుల పత్రాలను పరిశీలన చేసినారు. మొత్తం నామినేషన్లు ఏడు పరిశీలన చేయగా ఏడు నామినేషన్ల పత్రాలు అన్ని సక్రమంగా ఉన్నాయని తెలిపారు. అధ్యక్షులుగా కీర్తి కార్తిక్, భూక్య రవికుమార్, ఉపాధ్యక్షులుగా వల్లభనేని అరుణ, ప్రధాన కార్యదర్శిగా ఎస్. సత్యనారాయణ దొర, ఎస్.కె, ఎండి. కాసిం, సంయుక్త కార్యదర్శిగా చినుముల నవీన్ కుమార్, కోశాధికారిగా సపవత్ బన్సీలాల్, నామినేషన్లు వేసినారు. ఈనెల 16వ తారీఖున అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని, ఈనెల 26వ తారీఖున ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు పోలింగ్ ఉంటుందని. ఎన్నికల సహాయ అధికారైన దంతాల ఆనంద్ తెలిపారు.

## ఎమ్మెల్యే దొంతి చొరవతో మాదన్నపేట రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభం


- మున్సిపల్ చైర్ పర్సన్ - పెండెం శ్రీలక్ష్మి రామానంద్



**తరంగాలు, మార్చి:26, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి**
నర్సంపేట నియోజకవర్గం మున్సిపాలిటీ లో జరుగుతున్నటువంటి మాదన్నపేట రోడ్డు అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో మాదన్నపేట రోడ్డు అభివృద్ధికి మార్గం సుగమమైందని అన్నారు. అతి త్వరలో రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేసి మాదన్నపేట చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజల రవాణాకు ఇబ్బందులు లేకుండా చేస్తామని.. ముఖ్యంగా వర్షాకాలంలో ఎదురయ్యే బురద గుంతల సమస్య నుండి విముక్తి కలిగిస్తామని అన్నారు. మరియు నర్సంపేట పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరూ పట్టణ ప్రగతిలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సలావుద్దీన్ అయూబ్ ఖాన్, శ్రీ రామోజు రోజా రాణి, మున్సిపల్ అధికారులు, మాదన్నపేట రోడ్డు నివాసులు పాల్గొన్నారు.

## హుస్సేన్ నాయక్‌కు బీజేపీ నాయకుల పరామర్శ...

- లచ్చయ్య నాయక్ చిత్రపటానికి పూలమాల నివాళులర్పించిన ఎంపీ ఈటెల రాజేందర్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ



**వరంగల్ ప్రతినిధి, మార్చి 26,తరంగాలు :**
జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ ను బిజెపి నాయకులు పరామర్శించారు.జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ తండ్రి లచ్చయ్య నాయక్ ఇటీవల మృతి చెందాడు.గురువారం నిర్వహించిన లచ్చయ్య నాయక్ దశదిన కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ పాల్గొని లచ్చయ్య నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాజీ బీసీ కమిషన్ సభ్యులు ఆచార్య,మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్, మానుకోట జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకన్న, మాజీ ఉప ముఖ్యమంత్రి తాడికొండ రాజయ్య, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి, సమ్మీ రెడ్డి, భూపాలపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి కీర్తి రెడ్డి, రాష్ట్ర నాయకులు సత్యపాల్ రెడ్డి,రాష్ట్ర ఎస్సీ మోర్చ నాయకులు మదాసు రాజు, భైరి మురళి, ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి

- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ట్రైబల్ వెల్ఫేర్ టీచర్లు
- టీచర్ల నిర్లక్ష్యం వల్ల బయటకు వెళ్తున్న విద్యార్థులు
- ఏఐఎఫ్డిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి చుక్క ప్రశాంత్



**వరంగల్ ప్రతినిధి, మార్చి 26,తరంగాలు :**
చింతల్ బ్రిడ్జి దగ్గర యాకూబ్ పుర లోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ హేమంత్ ను సస్పెండ్ చేయాలని ఏఐఎఫ్డిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి అన్నారు.ఈ సందర్భంగా ఏ ఐ ఎఫ్ డి ఎస్ జిల్లా కార్యదర్శి చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ 25- 03-2026 నాడు 9వ తరగతి చదువుతున్న విద్యార్థి నితీష్ అనే విద్యార్థి మధ్యాహ్నం పరీక్ష రాసి తను గురుకుల పాఠశాల ఆవరణ నుండి వెళ్లడం జరిగింది. కనీసం వెతకకుండా ప్రిన్సిపాల్ బాధ్యత మరిచి వ్యవహరించాడని అన్నారు. నితీష్ పాఠశాల ఆవరణ నుండి బయటకు పోయిన తర్వాత తల్లిదండ్రులు గురుకుల పాఠశాలలో అప్పజెప్పడం జరిగింది. సమాచారం ఇవ్వటం కోసం పలుమార్లు ప్రిన్సిపాల్ కు ఫోన్ చేసిన ప్రిన్సిపాల్ హేమంత్ ఫోన్ లిఫ్ట్ చేయలేదని అన్నారు. ఈ విధంగా నితీష్ గురించి ఆచూకీ వెతకకుండా బాధ్యతలు అదమరిచి ప్రిన్సిపాల్ వ్యవహరించాడని అన్నారు.కావున తక్షణమే ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని అన్నారు. ఇదంతా కూడా టీచర్ల నిర్లక్ష్యం వల్లనే విద్యార్థులు గోడదూకి బయటకు వెళ్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్డిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా మహేష్, జిల్లా సహాయ కార్యదర్శి విష్ణువర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష చామంతి పూలతో అమ్మవారికి పుష్పార్చన...



**వరంగల్ ప్రతినిధి, మార్చి 26,తరంగాలు :**
లక్ష చామంతి పూలతో అమ్మవారికి పుష్పార్చన చేసినట్లు కార్య నిర్వాహణాధికారి రామల సునీత తెలిపారు. ఓరుగల్లు మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్ర మహోత్సవాలు ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. గురువారం ఎనిమిదవ రోజు కార్యక్రమాలలో భాగంగా ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం జరుపడిన పిమ్మట కల్పోక్త ప్రకారం వసంత నవరాత్ర ఉత్సవాల సందర్భంగా జరుపవలసిన విశేష జపహటరీ మార్చనా భిషేకములు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి లక్ష పసుపు రంగు చామంతికా (చామంతి) పూలతో లక్షపుష్పార్చన జరిపి అమ్మవారికి నివేదనలు సమర్పించి, భక్తులకు ప్రసాద వితరణ జరిపారు. లక్షపుష్పార్చన కార్యక్రమానికి ఉభయదాతలుగా



పాజూరి శ్రీరాం-శ్రావణి, సబిత, సమత, పబ్బ శివకుమార్- స్రవంతి, బీయాల అంజన్న-అక్షర వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు మోత్కూరి మయూరి, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ, అనంతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొని పూజానంతరం ఉభయదాతలకు అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.

# రైస్ మిల్లర్లు వరి ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**హనుమకొండ ప్రతినిధి, మార్చి 26,తరంగాలు :**
జిల్లాలో రబీ సీజన్ కు సంబంధించి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని రైస్ మిల్లర్లు దిగుమతి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు లో రబీ సీజన్ కు సంబంధించి రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపు, దిగుమతి, తదితర అంశాలపై జిల్లాలోని రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆయా ప్రాంతాలలో ఉన్న రైస్ మిల్లులకు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కేటాయింపులు చేయనున్నట్లు తెలిపారు. సంబంధిత ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా వచ్చిన ధాన్యాన్ని నిబంధనల ప్రకారం దిగుమతి చేసుకోవాలని రైస్ మిల్లర్లకు సూచించారు. ధాన్యం కేటాయింపు విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి రైస్ మిల్లర్లు తీసుకురావాలని తెలిపారు. ధాన్యం కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు ప్యాడి క్లీనర్ల ద్వారా శుభ్రపరచిన ధాన్యాన్ని బిల్లులకు పంపించాలని ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు తమ రైస్ మిల్లులో ధాన్యాన్ని భద్రపరచుకునేందుకు వీలుగా సరైన స్థలాన్ని ఉండేటట్లు చూసుకోవాలన్నారు. మిల్లులకు నేరుగా వచ్చిన ధాన్యాన్ని తీసుకోవద్దని మిల్లర్లకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎండి వాజిద్ అలీ, జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, ఇతర అధికారులతో పాటు జిల్లాకు సంబంధించిన రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.





# బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన దువ్వ శ్రీకాంత్, దువ్వ నవీన్

- ఎమ్మెల్యే నాగరాజు సమక్షంలో దువ్వ నవీన్, శ్రీకాంత్‌కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్

**హైదరాబాద్, మార్చి 26,తరంగాలు :**
హన్మకొండ జిల్లా మడికొండ ప్రాంతానికి చెందిన మెట్టుగుట్ట మాజీ చైర్మన్ దువ్వ నవీన్,మాజీ దర్గా సొసైటీ డైరెక్టర్ దువ్వ శ్రీకాంత్ గురువారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని మంత్రి నివాస కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ శాఖల మంత్రి అడ్లూరు లక్ష్మణ్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తోందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో మరింత మంది నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త కృష్ణారెడ్డి, కర్ర హరీష్ రెడ్డి, జన్నపురెడ్డి రుగ్వేద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





THARANGALU DAILY NEWS
శుక్రవారం, 27 మార్చి, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# ఫులే-అంబేద్కర్ జయంతి వేడుకల పోస్టర్ ఆవిష్కరణ

- ఘనంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఐ.ఏ.ఎస్



**ఖమ్మం జిల్లా బ్యూరో, తరంగాలు న్యూస్, మార్చి 26**
ఖమ్మం: ఫులే–అంబేద్కర్ జయంతి వేడుకల పోస్టర్‌ను జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఐ.ఏ.ఎస్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మహానీయుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆమె అందరినీ కోరారు. ఫూలే అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం మాట్లాడుతూ, ఫులే–అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని వాడ వాడనా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా హైదరాబాద్, వరంగల్ ఉమ్మడి జిల్లాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు సత్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో దామాల సత్యం, సంఘం కార్యదర్శి వరద సాయికుమార్ పాల్గొన్నారు. ఈ వేడుకలు బహుజన సమాజంలో సామాజిక స్పృహను మరింత పెంచి, మహానీయుల ఆదర్శాలను యువతకు చేర్చడంలో ఉపయోగపడతాయని నాయకులు అభిప్రాయపడ్డారు.

## బీసీ కమిషన్ ఛైర్మన్‌ను కలిసిన కలెక్టర్



**హనుమకొండ ప్రతినిధి,మార్చి 26, తరంగాలు :**
తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్ హనుమకొండలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.టీజీ ఎన్పీడీసీఎల్ అతిథి గృహంలో కలెక్టర్, బీసీ కమిషన్ ఛైర్మన్‌ను ఆత్మీయంగా కలసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సంక్షిప్తంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో టీజీ ఎన్పీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ మధుసూదన్ రావు, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## హుస్సేన్ నాయక్‌ను పరామర్శించిన టిఆర్ఎస్ నాయకులు



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మార్చి 26, తరంగాలు:**
జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్ తండ్రి దశదినకర్మలో పాల్గొన్న కేసముద్రం బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ నజీర్ అహ్మద్ ,మాజీ ఎంపీపీ వోలం చంద్రమోహన్ ,మాజీ మార్కెట్ ఛైర్మన్ మర్రి నారాయణరావు.

## సీసీ కెమెరా నిగా నీడలో మాహమూద్ పట్నం




**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి,మార్చి 26, తరంగాలు:**కేసముద్రం మండలం మహమ్మద్ పట్నం గ్రామంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది.గ్రామంలో ఏమైనా దొంగతనాలు లేదా రోడ్డుపై జరిగే ప్రమాదాలను చేసిన వ్యక్తులను గుర్తించడంలో ఇది ఎంతగానో ఉపయో గపడతాయనీ కేసముద్రం ఎస్సై క్రాంతి కిరణ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ పట్నం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిట్టగడుపుల యాకూబ్,ఆధ్వర్యంలో గ్రామ ఉపసర్పంచ్ అమృత శ్రీనివాస్ , మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, బత్తుల వెంకట మల్లు, బత్తుల తిరుపతి, సిలివేరు లింగయ్య, పిట్టల ఉపేందర్, కాసోజు వెంకటాచారి, కాసోజు విజయ్, సిలువేరు రవీందర్, ముంజాల యాకన్న, కాంభోజు యాకయ్య, కొమురయ్య, జిల్లా నాగరాజు, తొగరి తిరుపతి , పులుగుజ్జ నారాయణ, గుడెల్లి ముత్తయ్య, మందుల ముత్తయ్య, ఏశబోయిన కిట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- అవగాహన ప్రచార రథాన్ని ప్రారభించిన కలెక్టర్

**వరంగల్ ప్రతినిధి,26 మార్చి, తరంగాలు :**
రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.గీసుకొండ మండలం దసరు తండా గ్రామపంచాయతీ పరిధిలోని దసరు తండా, మంగళ తండా గ్రామాలలో ప్రజా పాలన––ప్రగతి 99 రోజుల ప్రణాళికలో భాగంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అమృత అధ్యక్షత వహించగా, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.






ఈ సందర్భంగా పాడి రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి వలన కలిగే నష్టాలు, పాడి పశువుల ప్రాధాన్యత మరియు వాటి ద్వారా మానవాళికి కలిగే లాభాలను వివరించారు.జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ ఎం. బాలకృష్ణ మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి లక్షణాలు మరియు నివారణపై సంక్షిప్తంగా వివరించి, ముందస్తు టీకాలే ఉత్తమ రక్షణ అని రైతులకు సూచించారు.ఈ సందర్భంగా గాలికుంటు వ్యాధిపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ రథం జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల్లో పర్యటిస్తూ రైతులకు అవగాహన కల్పించనుంది. ఈ శిబిరంలో పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడంతో పాటు, లేగదూడలు మరియు పెద్ద పశువులకు పురుగుమందులు అందించారు. అదేవిధంగా రైతులకు 75 శాతం సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు పంపిణీ చేశారు.గాలికుంటు వ్యాధి పశువుల పాల ఉత్పత్తిని గణనీయంగా తగ్గించి, రైతులకు ఆర్థిక నష్టం కలిగించే ముఖ్యమైన వ్యాధి. ఈ వ్యాధి వైరస్ ద్వారా వ్యాపించి, ముఖ్యంగా సంకరజాతి పశువుల్లో ఎక్కువగా కనిపిస్తుందని. మార్చి, ఏప్రిల్, ఆగస్టు మరియు సెప్టెంబర్ నెలల్లో ఈ వ్యాధి అధికంగా ప్రబలుతుంది. వ్యాధి నివారణ కోసం పశువులకు ముందుగానే టీకాలు వేయించడం అత్యంత అవసరం అన్నారు . ఈ నేపథ్యంలో గాలికుంటు వ్యాధి నిరోధక ఉచిత టీకాల కార్యక్రమాన్ని మార్చి 10 నుండి ఏప్రిల్ 9, 2026 వరకు నిర్వహిస్తున్నారు. 2030 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని గాలికుంటు వ్యాధి రహిత ప్రాంతంగా ప్రకటించే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.ఈ కార్యక్రమంలో మొత్తం 115 పశువులకు టీకాలు అందించామని స్థానిక పశువైద్య అధికారి డాక్టర్ గైని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గీసుకొండ పశువైద్య అధికారి డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, కొమ్మాల పశు వైద్య అధికారి డాక్టర్ గైని శ్రీనివాస్, డాక్టర్ రాధిక, సిబ్బంది చిరంజీవి, సుమన్, చందు, జితేందర్, గోపాల మిత్రులు ఇస్మాయిల్, రమేష్, రైతులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




# సంగెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సీపీ సన్‌ప్రీత్ సింగ్

- పోలీస్ పనితీరుపై సమగ్ర సమీక్ష
- కేసుల విచారణ, పెండింగ్ అంశాల పరిశీలన
- బాధితుల్లో న్యాయంపై నమ్మకం కలిగించాలని ఆదేశాలు

**వరంగల్, మార్చి 26 (తరంగాలు ప్రతినిధి):**
వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ గురువారం సంగెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీస్ వ్యవస్థ పనితీరుపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్‌కు పోలీస్ అధికారులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం స్టేషన్ పరిసరాలను పరిశీలించిన కమిషనర్ ఆవరణలో మామిడి మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇచ్చారు. తనిఖీలో భాగంగా స్టేషన్ పరిధిలోని గ్రామాలు, ప్రజల జీవన విధానం, స్థానికంగా జరుగుతున్న నేరాలు, రౌడీ షీటర్లు, అనుమానితులపై వివరాలను ఇన్స్‌పెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ సిబ్బంది పనితీరు, బీట్ వ్యవస్థ, పెట్రోలింగ్ విధానం, రికార్డుల నిర్వహణపై సవివరంగా సమీక్ష నిర్వహించారు. ప్రతి అంశంలో క్రమశిక్షణ, సమయపాలన పాటించాలని సూచించారు. స్టేషన్‌లో నమోదైన కేసులు, పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టు ప్రక్రియపై కమిషనర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. కేసుల దర్యాప్తు వేగవంతం చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ కేసులను తగ్గించే దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడికి న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగేలా పనిచేయాలని స్పష్టం చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ పారదర్శకంగా సేవలు అందించాలని, విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం ఉండకూడదని హెచ్చరించారు. ప్రజల విశ్వాసం పొందేలా పోలీసులు తమ బాధ్యతలను నిర్వర్తించాలని సూచించారు. ప్రజలకు చేరువగా ఉండే విధంగా పోలీసింగ్‌ను బలోపేతం చేయాలని కమిషనర్ తెలిపారు. నేరాల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై నిఘా పెంచాలని సూచించారు. శాంతిభద్రతలను కాపాడడంలో పోలీసులు కీలక పాత్ర పోషించాలన్నారు.పోలీస్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు అధికారులు కృషి చేయాలని కమిషనర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, మామూనూర్ ఏసీపీ వెంకటేష్, పర్వతగిరి సీఐ రాజగోపాల్, సంగెం ఎస్ఐ వంశీకృష్ణతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.








# స్పోర్ట్స్ స్కూల్ నందు ప్రవేశాల కొరకు జిల్లా స్థాయి ఎంపికలు

- జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి డా. ఓలేటి జ్యోతి



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి.26, తరంగాలు:**
జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలెక్షన్స్ 2026–27 తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాలనుసారం, జిల్లా కలెక్టర్ అనుమతి తో 2026–27 సంవత్సరానికి గాను 4వ తరగతి బాల, బాలికలకు స్పోర్ట్స్ స్కూల్ నందు ప్రవేశం కొరకు జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించబడునని జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి డా. ఓలేటి జ్యోతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా పరిధిలోని 18 మండలాల మండల స్థాయిలో సెలెక్ట్ అయిన బాల, బాలికలకు మార్చి 31వ తేదీన ఉదయం 8.00 గంటల కి ఎన్టీఆర్ స్టేడియం నందు జిల్లాఎంపిక పోటీలు జరుగునని అన్నారు. బాల బాలికలకు ఎత్తు, బరువు, 800 మీటర్ల పరుగు, 6 X 10 మీటర్ల షటిల్ రన్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, మెడిసిన్ బాల్ త్రో, వర్టికల్ జంప్, ఫ్లెక్సిబిలిటీ వంటి తొమ్మిది రకముల పోటీలు నిర్వహించబడునని తెలిపారు. ఇందులో అర్హత సాధించిన బాలికలు 10 మంది, బాలురు 10 మందిని ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో జరిగే ఎంపికలకు పంపించడం జరుగుతుందన్నారు. కావున జిల్లాస్థాయి ఎంపికలకు హాజరగు బాల, బాలికలు తమ వెంట జనన ధ్రువీకరణ పత్రము, కుల ధ్రువీకరణ పత్రం, వయస్సు మరియు స్టడీ ధ్రువీకరణ పత్రము, ప్రోగ్రెస్ రిపోర్ట్, ఆధార్ కార్డు మరియు 5 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు (ఒరిజినల్ మరియు రెండు సెట్ల జిరాక్స్ కాపీలు) వెంట తీసుకుని రావాలని తెలిపారు.
గమనిక: మండల స్థాయిలో గెలుపొందిన బాల, బాలికలు జిల్లా స్థాయి సెలెక్షన్స్‌కు హాజరుకాగలరు. మరిన్ని వివరాలకు సెల్. 9440630681ను సంప్రదించాలని సూచించారు.

## గురుకుల ప్రవేశ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మార్చి.26, తరంగాలు**
మంగళవారం నాడు వెలుబడిన గురుకుల ప్రవేశ పరీక్షలో కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో అమీనాపురం లిటిల్ సిటిజన్ రూపీస్కూల్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి అర్హత పొందడం జరిగింది. ప్రస్తుతం పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న జయంత్, ఫణి త్, మిత్రేష్,శక్తి శాలిని, సమీక్ష, నలుగురు విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షలో ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రాయిలు శకుంతల, ప్రధానోపాధ్యాయిని రాయిలు కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. తమ పాఠశాల నుండి విద్యార్థులు గురుకుల పాఠశాలకు అర్హత సాధించడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా వారు వెల్లడించారు.

## ప్రభుత్వ ప్రతిభ గిరిజన గురుకులాలలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల



**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మార్చి.26, తరంగాలు:**
తెలంగాణ రాష్ట్రంలో గల 16 ప్రతిభ గురుకుల పాఠశాలలో (సి ఓ ఈ) 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ ప్రవేశాల కొరకు నోటిఫికేషన్ విడుదలైనట్లు ప్రాంతీయ సమన్వయ కర్త పీ.రత్న కుమారి, గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం కార్యదర్శి గారీ ఆదేశాల మేరకు ఈ వివరాలను వెల్లడించారు ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన ఈ కళాశాలల్లో ప్రవేశం పొందిన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యతోపాటు (IIT,JEE,& NEET) వంటి పరీక్షలకు ఉచిత శిక్షణ లభిస్తుందని పేర్కొన్నారు. దరఖాస్తు చివరి తేదీ 07.04.2026. పరీక్ష తేదీ ఏప్రిల్.19.2026 దరఖాస్తు రుసుము ఉచితం ఎంపిక విధానం: ప్రవేశ పరీక్షలో కనబరిచిన ప్రతిభ మెరిట్ ఆధారంగా ఉంటుందన్నారు. దరఖాస్తు చేయు విధానం ఆసక్తి గల విద్యార్థులు సంబంధిత www.tgwries.telangana.gov.in వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.మరిన్ని వివరాలకు 8333800221 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని సూచించారు.

## బిఎస్ఐ ఆధ్వర్యంలో సామ్రాట్ అశోకుడి 2330వ జయంతి వేడుకలు

- బౌద్ధ మత వ్యాప్తి, ప్రజా సంక్షేమ రాజు ఆదర్శాలను గౌరవిద్దాం



**ఖమ్మం జిల్లా బ్యూరో, మార్చి 26,తరంగాలు:**
బౌద్ధ ధర్మాన్ని ప్రపంచవ్యాప్తంగా దేశ సరిహద్దులు దాటించి ప్రపంచ వ్యాప్తి చేసిన మహనీయుడు సామ్రాట్ దమ్మ అశోక చక్రవర్తి 2330 వ జయంతి వేడుకలు ఖమ్మం లోని ఎన్ 7స్టూడియోస్, బిఎస్ఐ ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం మామిళ్లగూడెంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. బౌద్ధ అభిమానులు, అంబేద్కర్ అభిమానులు, బహుజన సంఘ నాయకులు మరియు సమసమాజ ఆశయ సాధకులు అందరూ పాల్గొని అశోక్ చక్రవర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అందరికీ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ మహానీయుల త్యాగాలను స్మరించుకుంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో బుద్దిస్ట్ సొసైటీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆసిఫ్ అలీ లాలా, బసవయ్య, సుధా రాణి, గురుమూర్తి, జానీ, సత్యం, వెంకట్, పమ్మి రవి, గిరి, పాగి వెంకన్న, మహేందర్, సాయికుమార్, నాగేశ్వర్రావు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ నవమి శుభాకాంక్షలు: ఎంపీ రవిచంద్ర



శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర భక్తకోటికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.శ్రీరామచంద్ర స్వామి వారు జన్మించిన, సీతాదేవితో కళ్యాణం జరిగే రోజు భక్తులకు శుభప్రదమైనదని తన సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. సద్గుణాల సారం శ్రీరామనామం- ధర్మపాలనకు ఆదర్శం, సకల జగతికి ఆనందదాయకం శ్రీసీతారాముల వారి దివ్య కళ్యాణం అని ఆయన అన్నారు. జగదాభిరాముడు, జానకీరాముడు, దశరథరాముడు, కౌసల్యరాముడికి సీతమ్మతో కళ్యాణం జరిగిన తెల్లారే పట్టాభిరాముడుగా అవతారం ఎత్తుతారని చెప్పారు. లోకకళ్యాణం కోసం ఎన్నో త్యాగాలకోర్చిన సీతారాముల పవిత్రబంధం అజరామరమైనదని, తరతరాలకు ఆదర్శనీయమైనదని ఎంపీ రవిచంద్ర వివరించారు. శ్రీరామచంద్రుడి జీవితం మన జీవనగమనానికి తారకమంత్రం అని ఆయన వ్యాఖ్యానించారు. శ్రీసీతారాముల వారి కరుణాకటాక్షాలతో ఈఏడాది వానలు విస్తారంగా కురిసి పాడి పంటలతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని, ప్రతి ఇంటా సుఖ సంతోషాలు వెల్లివిరియాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు.

# శ్రీరామనవమి మహోత్సవాలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో తరంగాలు న్యూస్ మార్చి 26**
భద్రాచలం లో శ్రీరామనవమి మహోత్సవ వేడుకల సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకుని చేపట్టిన భద్రతా ఏర్పాట్లు మరియు ట్రయల్ రన్‌ను జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ, ముఖ్యమంత్రి భద్రతా సిబ్బందితో కలిసి సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిమిషానికో ప్రణాళిక (మినిట్ టు మినిట్ షెడ్యూల్) ప్రకారం అధికారులు సమీక్షించారు. ముఖ్యమంత్రి హెలిపాడ్ వద్ద దిగిన ప్రాంతం నుండి ఐటీసీ గెస్ట్ హౌస్ వరకు, అక్కడి నుండి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయానికి వెళ్లే మార్గాలను, దర్శనం అనంతరం ఆలయ అభివృద్ధి పనులకు నిర్వహించనున్న భూమి పూజా కార్యక్రమాన్ని, అనంతరం మిథిలా స్టేడియంలో జరుగనున్న శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవ వేడుకల ఏర్పాట్లను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు. ముఖ్యంగా భక్తుల రద్దీ, వీఐపీ కదలికలు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా పరమైన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులు సూచించారు. అన్ని మార్గాల్లో బ్యారికేడ్లు, సెక్యూరిటీ చెక్‌పోస్టులు, పార్కింగ్ సదుపాయాలు, అత్యవసర సేవల అందుబాటు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ పరిశీలనలో భాగంగా మిథిలా స్టేడియంలో ఎస్ఎల్ఆర్ (సెక్యూరిటీ లియాజన్ రివ్యూ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి భద్రతా సిబ్బంది వివిధ శాఖల అధికారులకు తీసుకోవలసిన భద్రతా జాగ్రత్తలు, సమన్వయం, అత్యవసర పరిస్థితుల్లో చేపట్టవలసిన చర్యలపై విపులంగా వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ శ్రీరామనవమి మహోత్సవాలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్నందున భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, అలాగే ముఖ్యమంత్రి పర్యటన సజావుగా సాగేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రతి అంశంలో అప్రమత్తంగా ఉండి, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు అమలు చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ మరియు అధికారులు కలిసి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ భద్రతా పరంగా ఎటువంటి లోపాలు లేకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, భక్తులు పోలీసు సూచనలు పాటించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రీడింగ్ రూమ్‌ను ప్రారంభించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద







**చెన్నారావుపేట, 26 మార్చి,తరంగాలు :**
చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రీడింగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ప్రారంభించారు. గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తకాలను పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అనిత మురళి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పఠన అలవాటును పెంపొందించేందుకు గ్రంథాలయలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.పుస్తకాలు మనిషి జీవితాన్ని మార్చగల శక్తి కలిగినవని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా గ్రంథాలయాల్లోని విభిన్న విషయాల పుస్తకాలను చదివి తమ ఆలోచన శక్తిని, జ్ఞానాన్ని విస్తరించుకోవాలని సూచించారు. గ్రంథాలయాలు కేవలం పుస్తకాల నిల్వగదులు మాత్రమే కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి, సృజనాత్మకత పెంపొందించడానికి మార్గదర్శక కేంద్రాలుగా నిలుస్తాయని తెలిపారు. ప్రతి విద్యార్థి రోజువారీ జీవితంలో చదవడానికి కొంత సమయం కేటాయించి, ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని తమ జ్ఞానాన్ని విస్తరించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి రంగా నాయుడు,మండల ప్రత్యేక అధికారి బాలకృష్ణ, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, తహసీల్దారు అబిడ్ అలీ, మండల అభివృద్ధి అధికారి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం...

- ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ

వరంగల్ ప్రతినిధి, మార్చి 26,తరంగాలు : కాశీబుగ్గ మండల అధ్యక్షుడు అపురూప రజనీష్ నేత ఆధ్వర్యంలో కాశీబుగ్గ చౌరస్తాలో ప్రధాని మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ హాజరైయారు. ఈ సందర్భంగా వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ 8930 రోజుల సిక్కిం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామ్లింగ్ రికార్డు ను అధికమించి, 8931 రోజుల ప్రజా సేవతో చరిత్రను తిరగరాసిన మహానేత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అని అన్నారు. గుజరాత్ ముఖ్య మంత్రి గా ప్రారంభమైన సేవ యాత్ర .. భారత ప్రధాన మంత్రిగా శిఖరాన్ని చేరింది. 2014, 2019, 2024 వరుస విజయాలతో భారత దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. ఇది కేవలం ఒక రికార్డు కాదు...దేశం కోసం అంకితమైన జీవితానికి జీవంత సాక్ష్యం! "సేవే ధర్మం... సేవే మోదీ మార్గం!" అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్,జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్,జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల రఘునారెడ్డి, కందిమల్ల మహేష్, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బైరి మురళి కృష్ణ,జిల్లా కార్యవర్గ సభ్యులు గుర్రపు సత్యనారాయణ,జిల్లా నాయకులు ఎర్రబెల్లి వినీత్ రావు,ఓబీసీ జిల్లా నాయకులు సిద్దోజు శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ కోమాకుల నాగరాజు,మండల ప్రధాన కార్యదర్శులు బొడ్డు రాకేష్,చొల్లేటి రాఘవ చారి, ఉపాధ్యక్షులు మామిడాల సతీష్, మండల నాయకులు ముచ్చర్ల ప్రభాకర్, మడిపెల్లి నాగరాజు గౌడ్,అల్లి అజయ్, వంగరి ప్రదీప్, పల్లకొండ కోటి, రవిరాం తేజ, చిమ్మని శ్రీకాంత్, చింతం రాజు, తిలక్, బ్రాహ్మం పాల్గొన్నారు.



## ప్రజలకు వడదెబ్బపై అవగాహన కల్పించాలి

- ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలి
- విధుల్లో నిర్లక్ష్యం వహించోద్దు
- చెన్నారవుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**చెన్నారావుపేట: 26 మార్చి, తరంగాలు :**
ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు వడదెబ్బపై అవగాహన కల్పించాలని, వడదెబ్బకు గురైన వారికి వెంటనే ప్రథమ చికిత్స అందించి ప్రాణాపాయం జరగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు.ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి చెన్నారవుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు పాల్గొన్నారు. కలెక్టర్ ఆరోగ్య కేంద్రంలోని రోగుల నమోదు పుస్తకం, హాజరు నమోదు పుస్తకం, ఔషధ నిల్వలు, ఆసుపత్రి పరిసరాలను సమగ్రంగా పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు.ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, విధుల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని సిబ్బందిని ఆదేశించారు. గ్రామ స్థాయి సిబ్బంది సహకారంతో పరిసరాల్లో పరిశుభ్రత చర్యలను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ, కలెక్టర్ సూచనల మేరకు అవసరమైన చర్యలు తీసుకుని పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో నిర్దేశించిన లక్ష్యాలను సమయానుకూలంగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ సరోజ, వైద్య మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మిత్ర ఫౌండేషన్ తరపున ప్రాథమిక పాఠశాలలో వాటర్ ఫిల్టర్ మెషీన్ ఏర్పాటు



**కల్వకుర్తి మార్చి 26 తరంగాలు ప్రతినిధి**
కల్వకుర్తి నియోజకవర్గం లోనిరాచలపల్లి గ్రామంలోని ఎంపీ యుపిఎస్ పాఠశాలలోవిద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుద్ధి చేసే తాగునీటి ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగింది.ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది విద్యార్థులు శుద్ధి కాని నీటిని తాగడం వల్ల అనేక రకాలవ్యాధులకుగురవుతున్నారు. ఈ సమస్యను తగ్గించడానికి మిత్ర ఫౌండేషన్ ముందడుగు వేసి,ఈ వాటర్ ఫిల్టర్ ప్లాంట్‌ను అందించడం గొప్ప సేవగా నిలిచింది.ఈ సందర్భంగా మాట్లాడిన ఫౌండేషన్ సభ్యులుప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఉండాలి, చదువులో ముందుకు రావాలి అంటే ప్రాథమిక అవసరాలుఅయినశుభ్రమైననీరుఅందుబాటులో ఉండాలి. అదే మా లక్ష్యంఅని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండర్ కుడుముల చంద్రకాంత్ రెడ్డి, అధ్యక్షుడు కుకుడాల శ్రీకాంత్ నేత , గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ , ఉపాధ్యాయ బృందం, మిత్ర సభ్యులు , గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు..

## విద్యార్థిని ప్రణీత విద్యకు భరోసా కల్పించిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్




**కల్వకుర్తి మార్చ్ 26 తరంగాలు ప్రతినిధి**
కల్వకుర్తినియోజకవర్గంతోటపల్లి గ్రామానికి చెందిన జోగు ప్రణీత 5వ తరగతి, తండ్రి జోగుబంగారయ్యప్రమాదవశాత్తుమరణించారు. వారి యొక్క పిల్లలు విద్యకు దూరమవుతున్నారని ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకువెళ్లగా ప్రణతి ఐదో తరగతి చదువుతుంది ఆమె పూర్తి చదువు కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అండగా ఉంటుందని ఆమె చదివే వరకు ఆమె చదువుకు అయ్యే ఖర్చును పూర్తి బాధ్యతను ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తీసుకుంటానని గత సంవత్సరం ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు నోబెల్ పాఠశాల,కల్వకుర్తిలో ఈ విద్యా సంవత్సరం 5 వ తరగతి ఫీజుని చెల్లించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జోగు రమణమ్మ సత్యనారాయణ, ఉప సర్పంచ్ కంపిల్లాభీమయ్య,ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం దారమోనిగణేష్,పాఠశాలప్రధానోపాధ్యాయులు సలీం. పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ సిబీఎస్సీ పాఠశాలలో ఘనంగా ముందస్తు శ్రీరామనవమి వేడుకలు...





- విద్యార్థుల్లో సంస్కృతి, విలువలను పెంపొందించిన శ్రీరామనవమి ఉత్సవాలు

**వర్ధన్నపేట ప్రతినిధి, మార్చి 27,తరంగాలు :**
శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని అల్ఫోర్స్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో వర్ధనపేట సిబీఎస్సీ పాఠశాలలో ఘనంగా ముందస్తు శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విలువలతో కూడిన జీవితం గడపడానికి శ్రీరామాయణం ఒక గొప్ప మార్గదర్శి అని అన్నారు. శ్రీరాముడు ఆదర్శ కుమారుడు, ఆదర్శ భర్త, ఆదర్శ రాజు. సీతాదేవి సహనం, విధేయత, గౌరవానికి ప్రతీక. ఇలాంటి మహోన్నత విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఆచరించాలని పేర్కొన్నారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు శ్రీరామాయణంలోని ముఖ్య ఘట్టాలను నాటికల రూపంలో అద్భుతంగా ప్రదర్శించారు. ముఖ్యంగా సీతా కల్యాణం, లవకుశుల గేయాలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. చిన్నారుల నటన, సంభాషణా నైపుణ్యం, వేదికపై ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.అదేవిధంగా, రామాయణ సందేశాన్ని ప్రజలకు చేరవేయడానికి వర్ధనపేట పట్టణంలో ఒక విస్తృత ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని విలువలతో కూడిన జీవన విధానాన్ని సమాజానికి తెలియజేశారు.ప్రతి ఒక్కరూ ధర్మం, నీతి, నిజాయితీతో జీవించాలి అనే సందేశాన్ని ఈ ర్యాలీ ద్వారా ప్రజలకు చాటిచెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వేడుకలు సాంస్కృతికంగా, ఆధ్యాత్మికంగా ఎంతో స్పూర్తిదాయకంగా నిలిచాయి.





# గుండె ఆరోగ్యంగా ఉండాలంటే ఏయే పరీక్షలను తరచూ చేయించుకోవాలి..?

గుండె ఆరోగ్యం కాపాడుకోవడం మొత్తం శరీర ఆరోగ్యానికి, దీర్ఘాయుష్షుకు అత్యంత కీలకం. గుండె శరీరమంతా రక్తాన్ని పంపుతూ అవయవాలకు ఆక్సిజన్, పోషకాలను అందిస్తుంది. గుండె సక్రమంగా పనిచేస్తే శక్తి స్థాయిలు, మానసిక స్పష్టత, భావోద్వేగ స్థిరత్వం కూడా మెరుగ్గా ఉంటాయి. అయితే ప్రపంచవ్యాప్తంగా గుండె సంబంధిత వ్యాధులు ప్రధాన ఆరోగ్య సమస్యగా మారాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) ప్రకారం కార్డియోవాస్క్యులర్ వ్యాధులే మరణాలకు ప్రధాన కారణం. అయితే జీవనశైలి, పర్యావరణ కారణాలను నియంత్రించడం ద్వారా వీటిని చాలా వరకు నివారించవచ్చని వైద్యులు చెబుతున్నారు. గుండె ఆరోగ్యాన్ని ముందుగానే అంచనా వేసేందుకు రెగ్యులర్ స్క్రీనింగ్స్ కీలక పాత్ర పోషిస్తాయి. ఈ పరీక్షల ద్వారా ప్రమాద సూచకాలను తొందరగా గుర్తించి, తీవ్రమైన నష్టం కలగకముందే చర్యలు తీసుకోవచ్చు. సమయానికి జాగ్రత్తలు తీసుకుంటే హార్ట్ అటాక్, స్ట్రోక్ వంటి సమస్యలను నివారించడం సాధ్యమవుతుంది.

### 20 ఏళ్ల నుంచే పరీక్షలు మొదలు పెట్టాలి..

ముఖ్యమైన సూచికలను నిరంతరం పరిశీలించడం ద్వారా వ్యక్తిగత ఆరోగ్యానికి అనుగుణంగా చర్యలు తీసుకోవచ్చు. గుండె సంబంధిత వ్యాధులు చాలా వరకు ప్రారంభ దశలో ఎలాంటి లక్షణాలు లేకుండానే అభివృద్ధి చెందుతాయి. అందుకే నిపుణులు 20 ఏళ్ల వయస్సు నుంచే ప్రాథమిక పరీక్షలు ప్రారంబి ,ంచాలని సూచిస్తున్నారు. గుండె ఆరో గ్యాన్ని కాపాడుకోవడానికి చేయించుకోవాల్సిన పరీక్షల గురించి వైద్యులు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చేయించుకోవాల్సిన పరీక్షల్లో రక్తపోటు పరీక్ష ఒకటి. ఈ పరీక్ష రక్తం ధమనుల



గోడలపై చూపే ఒత్తిడిని కొలుస్తుంది. అధిక రక్తపోటు రక్తనాళాలను దెబ్బతీసి గుండె వ్యాధులు, స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది. క్రమం తప్పకుండా చెక్ చేయడం ద్వారా సమస్యలను ముందుగానే గుర్తించవచ్చు.

### బీపీ, లిపిడ్ ప్రొఫైల్, హెచ్‌బీఏ1సీ టెస్టులు..

సాధారణంగా ప్రతి వైద్య పరీక్ష సమయంలో లేదా కనీసం సంవత్సరానికి ఒకసారి ఈ పరీక్ష చేయించుకోవాలి. విలువలు సాధారణంగా (120/80 mm Hg కంటే తక్కువ) ఉంటే సరిపోతుంది. అలాగే లిపిడ్ ప్రొఫైల్ (కొలెస్ట్రాల్) కూడా చేయించుకోవాలి. ఈ పరీక్షలో LDL (చెడు కొలెస్ట్రాల్), HDL (మంచి కొలెస్ట్రాల్), ట్రైగ్లిసరైడ్స్ స్థాయిలను అంచనా వేస్తారు. LDL లేదా ట్రైగ్లిసరైడ్స్ పెరిగితే రక్తనాళాల్లో ప్లాక్ పేరుకుపోయి గుండె వ్యాధులకు దారి తీస్తుంది. సంవత్సరానికి ఒకసారి ఈ పరీక్ష చేయించుకోవడం ద్వారా కొలెస్ట్రాల్ ను నియంత్రణలో ఉంచుకోవచ్చు. అదే విధంగా HbA1c (రక్తంలో 3 నెలల సగటు చక్కెర స్థాయిలు) పరీక్ష కూడా చేయించుకోవడం అవసరం. 2-3 నెలల సగటు బ్లడ్ షుగర్ స్థాయిని ఈ పరీక్ష తెలియజేస్తుంది. ఇన్సులిన్ రెసిస్టెన్స్ లేదా ప్రీడయాబెటిస్ ఉన్నదో లేదో గుర్తించడానికి ఇది ఉపయోగపడుతుంది. ఇవి గుండె వ్యాధులకు ముఖ్య ప్రమాద కారకాలు. సంవత్సరానికి ఒకసారి పరీక్ష చేయించడం ద్వారా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవచ్చు.

### ఇవి కూడా అవసరమే..

ఇక ApoB లేదా Lp(a) పరీక్ష కూడా చేయించుకోవాల్సిందిగా వైద్యులు సూచిస్తున్నారు. ఈ పరీక్షలు రక్తంలో ఉన్న ప్రత్యేక లిపోప్రోటీన్లను కొలుస్తాయి. ApoB రక్తంలో హానికర కణాల సంఖ్యను తెలియజేస్తే, Lp(a) ప్లాక్ ఏర్పడే ప్రమాదాన్ని సూచిస్తుంది. 20 లేదా 30 ఏళ్ల వయస్సులోనే ఈ పరీక్షలు చేయించుకుంటే ముందుగానే జీవనశైలి మార్పులు చేసుకోవడానికి ఉపయోగపడుతుంది. వీటితో పాటుగా బాడీ మాస్ ఇండెక్స్ (BMI), నడుము కొలతను కూడా పరీక్షించుకోవాలి. బరువు, కొవ్వు స్థాయిలు గుండె ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. BMI, నడుము కొలతలను క్రమం తప్పకుండా పరిశీలించడం ద్వారా ఒబెసిటీకి సంబంధించిన ప్రమాదాలను అంచనా వేయవచ్చు. ఈ విధంగా సంవత్సరానికి ఒకసారైనా ఈ పరీక్షలు చేయించుకోవడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. సాధారణంగా ఆరోగ్యంగా ఉన్నవారికి ఈ పరీక్షలు సంవత్సరానికి ఒకసారి చేయించుకోవడం సరిపోతుంది. అయితే ఇప్పటికే గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు లేదా ప్రత్యేక లక్షణాలు ఉన్నవారికి ఎకో, ECG, స్ట్రెస్ టెస్ట్, జూజ స్కాన్ వంటి అదనపు పరీక్షలు అవసరమవ్వచ్చు. ఈ ముఖ్యమైన పరీక్షలను నిరంతరం చేయించుకోవడం ద్వారా గుండె ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకుని, తగిన నిర్ణయాలు తీసుకోవచ్చు. ముందస్తు జాగ్రత్తలతో గుండె వ్యాధులను నియంత్రించడం సాధ్యమవుతుందని వైద్యులు తెలియజేస్తున్నారు.

## జపాన్‌కు చెందిన బీన్స్ ఇవి.. బరువు తగ్గించడంలో ఎంతో సహాయం చేస్తాయి..

ఎడమామే అనేది ఒక రకమైన పచ్చి సోయాబీన్. జపాన్‌లో విస్తృతంగా వినియోగించే ఆహారాల్లో ఇది ఒకటి. ఇప్పుడు భారత్‌లో కూడా ఇది వేగంగా ప్రాచుర్యం పొందుతోంది. ఫ్రెష్, ఫ్రోజన్, పౌడర్ రూపాల్లో అందుబాటులో ఉండే ఎడమామే, ప్లాంట్-బేస్డ్ ప్రోటీన్‌గా ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు అందిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఊబకాయం సమస్య పెరుగుతున్న నేపథ్యంలో, బరువు నియంత్రణకు సరైన ఆహారం ఎంపిక చేయడం కీలకం. ఈ సందర్భంలో ఎడమామే వంటి పోషకాహారం బరువు తగ్గించే డైట్‌లో ముఖ్య పాత్ర పోషించగలదని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఎడమామేలో తక్కువ కేలరీలు ఉండటం



వల్ల ఇది కేలరీ-కంట్రోల్ డైట్ పాటించే వారికి అనుకూలం. అలాగే ఇందులో ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు అధికంగా ఉండటం వల్ల ఇది ఫంక్షనల్ ఫుడ్ గా గుర్తింపు పొందింది. ప్రకారం, సుమారు 155 గ్రాముల ఎడమామే తీసుకుంటే శరీరానికి అవసరమైన ముఖ్య పోషకాలు అందుతాయి. ఇది శక్తిని పెంచడమే కాకుండా శరీర సమతుల్యతను కాపాడుతుంది. ఎడమామేను తీసుకోవడం ద్వారా ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. బరువు తగ్గడంలో ఎడమామే ఎంతో సహాయపడుతుంది. దీనిలో ఫైబర్, ప్రోటీన్ రెండూ ఉంటాయి. ఇవి ఎక్కువసేపు తృప్తిని కలిగించడంతో ఆకలి తగ్గి, ఆహారం పరిమాణాన్ని నియంత్రించుకోవడం సులభమవుతుంది. ఎడమామేలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. దీనివల్ల ఆకలి తక్కువగా ఉండి, ఫ్యాట్ నిల్వ తగ్గే అవకాశముందని వైద్యులు తెలియజేస్తున్నారు. వివిధ రూపాల్లో తీసుకున్నా ఎడమామే ప్రభావం దాదాపు సమానంగా ఉంటుంది.

# చరిత్ర సృష్టించనున్న భువనేశ్వర్ కుమార్



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుస్టార్ పేసర్ భువనేశ్వర్ కుమార్.. సరికొత్త చరిత్రను లిఖించేందుకు సిద్దమయ్యాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా తన పాత జట్టు సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగే తొలి మ్యాచ్‌లో భువనేశ్వర్ కుమార్ రెండు వికెట్లు తీస్తే వరల్డ్ రికార్డ్ నమోదు చేయనున్నాడు. ఐపీఎల్ కెరీర్‌లోనే 200 వికెట్లు తీసిన తొలి పేసర్‌గా చరిత్రకెక్కనున్నాడు. ఇప్పటివరకు 190 మ్యాచులు ఆడిన ఈ ఆర్‌సీబీ స్వింగ్ కింగ్ 27.33 సగటుతో 198 వికెట్లు పడగొట్టాడు. ఇందులో రెండు ఐదు వికెట్ల ప్రదర్శనలు, రెండు నాలుగు వికెట్ల ప్రదర్శనలు ఉన్నాయి. ఐపీఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో పంజాబ్ కింగ్స్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ మాత్రమే అతని కంటే ముందున్నాడు. అత్యధిక ఐపీఎల్ వికెట్లు తీసిన పేసర్ల జాబితాలో భువనేశ్వర్ కుమార్ తర్వాత ముంబై ఇండియన్స్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా ఉన్నాడు. అతను 145 మ్యాచుల్లో 22.02 సగటుతో 183 వికెట్లు తీశాడు. చెన్నై సూపర్ కింగ్స్ మాజీ ప్లేయర్ డ్వేన్ బ్రావో 161 మ్యాచుల్లో 183 వికెట్లతో బుమ్రా సరసన నిలిచాడు. ఈ సీజన్‌లో బుమ్రా 200 వికెట్ల మైలురాయి అందుకునే అవకాశం ఉంది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో భువనేశ్వర్ కుమార్‌ను ఆర్‌సీబీ రూ.10.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. వేలంలో లక్నో సూపర్ జెయింట్స్, ముంబై ఇండియన్స్ జట్లతో పోటీపడి మరి కొనుగోలు చేసింది. ఆ సీజన్‌లో 14 ఇన్నింగ్స్‌ల్లో 17 వికెట్లతో ఆర్‌సీబీ విజయంలో భువీ కీలక పాత్ర పోషించాడు. ఆర్‌సీబీ తరఫున అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా నిలిచాడు.36 ఏళ్ల భువనేశ్వర్ కుమార్‌కు కొత్త బంతితో అద్భుతమైన రికార్డు ఉంది. పవర్‌ప్లే ఓవర్లలో అతను అత్యధికంగా 79 ఐపీఎల్ వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఈ జాబితాలో ముంబై ఇండియన్స్ లెఫ్ట్ ఆర్మ్ పేసర్ ట్రెంట్ బౌల్ట్ మాత్రమే ఈ భారత వెటరన్‌కు దగ్గరగా ఉన్నాడు. పవర్‌ప్లేలో తీసిన మొత్తం 79 వికెట్లలో 29 వికెట్లను ఇన్నింగ్స్ మొదటి ఓవర్‌లోనే పడగొట్టడం అతని ప్రత్యేకత. గత సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన గత మ్యాచ్‌లో భువనేశ్వర్ కుమార్ 43 పరుగులిచ్చి ఒకే వికెట్ తీసాడు. ట్రావిస్ హెడ్ మాత్రమే ఔట్ చేశాడు. ఈ మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ 94 పరుగులతో అజేయంగా నిలిచాడు.




# రూ. 16 వేల కోట్లు పలికిన బెంగళూరు..

ఇండియన్ ప్రిమియర్ లీగ్ చరిత్రలోనే అత్యంత భారీ డీల్ ఒకటి చోటుచేసుకుంది. అభిమానుల గుండెల్లో చెరగని ముద్ర వేసిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు చేతులు మారింది. ఇప్పటివరకు యునైటెడ్ స్పిరిట్స్ లిమిటెడ్ యాజమాన్యంలో ఉన్న ఈ జట్టును, ప్రముఖ వ్యాపార దిగ్గజం ఆదిత్య బిర్లా గ్రూప్, టైమ్స్ ఆఫ్ ఇండియా గ్రూప్ నేతృత్వంలోని కన్సార్టియం కొనుగోలు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ భారీ డీల్ విలువ అక్షరాలా 1.78 బిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో సుమారు రూ. 16,000 కోట్లు). ఐపీఎల్ ప్రారంభమైనప్పటి నుండి అత్యంత ఖరీదైన ఫ్రాంచైజీగా ఇది రికార్డు సృష్టించింది. ఈఎస్పీఎన్ క్రిక్ ఇన్ఫో కథనం ప్రకారం.. ఆర్సీబీ విక్రయ ప్రక్రియలో అనేక బడా కంపెనీలు పోటీ పడ్డాయి. అయితే, ఆదిత్య బిర్లా గ్రూప్, టైమ్స్ ఆఫ్ ఇండియా గ్రూప్‌లు కలిసి ఒక కన్సార్టియంగా ఏర్పడి అత్యధిక బిడ్ దాఖలు చేసినట్లు సమాచారం. 2008లో ఐపీఎల్ ప్రారంభమైనప్పుడు ఈ జట్టును సుమారు 111.6 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేయగా, ఇప్పుడు అది 15 రెట్లు ఎక్కువ ధర పలకడం విశేషం. ఆర్సీబీ జట్టుకు ఇప్పటివరకు ఒక్క ఐపీఎల్ టైటిల్ కూడా లభించకపోయినప్పటికీ, ఆ జట్టుకున్న బ్రాండ్ వాల్యూ మరియు ఫ్యాన్ బేస్ అసాధారణం జట్టులో విరాట్ కోహ్లీ ఉండటం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఈ జట్టుకు విపరీతమైన క్రేజ్ ఉంది. "ఈ సారి కప్పు మనదే") అనే స్లోగన్‌తో బెంగళూరు అభిమానులు జట్టుకు ఇచ్చే మద్దతు ఏ జట్టుకైనా అసూయ కలిగిస్తుంది. వ్యాపార పరంగా బెంగళూరు నగరం ఒక పెద్ద హబ్ కావడం, అక్కడ ఉండే స్టేడియం వాతావరణం స్పాన్సర్లకు పెద్ద ఆకర్షణ. ఆదిత్య బిర్లా గ్రూప్ వంటి దిగ్గజ సంస్థ జట్టు బాధ్యతలు చేపట్టడం వల్ల ఆర్సీబీ వ్యూహాల్లో మార్పులు వచ్చే అవకాశం ఉంది. కేవలం మైదానంలో ఆట తీరునే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో ఆర్సీబీ బ్రాండ్‌ను మరింత విస్తరించాలని కొత్త యాజమాన్యం భావిస్తోంది. అలాగే, జట్టుకు ఎంతో కాలంగా ఊరిస్తున్న 'ఐపీఎల్ టైటిల్'ను ఎలాగైనా గెలవడమే తమ ప్రథమ ప్రాధాన్యత అని కన్సార్టియం వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ విక్రయంతో ఐపీఎల్ జట్ల విలువ ఒక్కసారిగా ఆకాశాన్ని తాకింది. ఇతర జట్లైన ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ విలువలు కూడా దీనికంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. బిసిసిఐకి కూడా ఈ డీల్ వల్ల భారీ ఆదాయం సమకూరనుంది.

# అమెరికాను ఎదుర్కొనేలా ఇరాన్ ఎత్తులు

- **ఖర్గ్ ఐలాండ్‌లో భారగీ మందుపాతరలు**

టెహ్రాన్,మార్చి26 ఇరాన్‌కు అత్యంత కీలకమైన ఖర్గ్ ఐలాండ్ ను స్వాధీనం చేసుకునే ఉద్దేశంతో పర్షియన్ గల్ఫ్‌లో అమెరికా తన బలగాలను మోహరిస్తోందని వార్తలు వస్తున్న ఈనేపథ్యంలో ఖర్గ్‌ను రక్షించుకునేందుకు ఇరాన్ సిద్ధమైంది. ఇందుకోసం అమెరికా దళాలను అక్కడ అడుగుపెట్టనీయకుండా ఇరాన్ భారీగా మందుపాతరలు అమర్చినట్లు సమాచారం. వాటితో విధ్వంసకర ఉచ్చులు పన్నుతోందని తెలుస్తోంది. అంతేకాకుండా అక్కడికి భారీగా బలగాలను కూడా తరలిస్తున్నట్లు అంతర్జాతీయ వార్తా కథనం వెల్లడించింది. హర్మూజ్ జలసంధిని తెరిపించేలా ఒత్తిడి తెచ్చేందుకు ఖర్గ్‌ను ఓ సాధనంగా వాడాలని ట్రంప్ యంత్రాంగం యోచిస్తోంది. పశ్చిమాసియా ప్రాంతంలోని ఓ దేశం సహకారంతో ద్వీపాలను ఆక్రమించు కోవాలని మా శత్రువులు సన్నాహాలు చేస్తున్నారన్న నిఘా సమాచారం ఉంది. శత్రువుల కదలికలను మేం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం. శత్రువు ఒక్క అడుగు ముందుకువేసినా.. పశ్చిమాసియాలోని ఆ దేశంలోని కీలక మౌలిక సదుపాయాలే లక్ష్యంగా ఎడతెగని దాడులు చేస్తాం అని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఎంబీ ఘలిబాఫ్ ఇప్పటికే హెచ్చరికలు చేశారు. అమెరికా సైనికులు, కమాండర్ల ఆచూకీ చెప్పండంటూ పశ్చిమాసియా దేశాలకు ఇరాన్ (ఎసజీని) విజ్ఞప్తి చేసింది. అమెరికా స్థావరాలపై తాము దాడులు చేస్తుండటంతో అక్కడున్న యూఎస్ సైనికులు ఇతర ప్రాంతాల్లో ఆశ్రయం పొందుతున్నారని ఇరాన్ వెల్లడించింది. పశ్చిమాసియా దేశాల ప్రజలు వారి ఆచూకీని వెల్లడించాలని కోరుతున్నాం. అలాగే మీ భద్రత కోసం వారిని బహిష్కరించండని అడిగింది. తమ దాడుల్లో దెబ్బతిన్న అమెరికా స్థావరాలు నిర్జన ప్రాంతాలుగా మారాయని పేర్కొంది. 13 సైనిక స్థావరాలు దెబ్బతిన్నాయని వెల్లడించింది.

